నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023
MAHABUBABAD
పేజీలు : 12
PAGES





పాలకుర్తిలో నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- పార్టీకి రాజీనామా చేసిన టీ-పీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి
- ఆయనకు మద్దతుగా పాలకుర్తి నియోజకవర్గ ముఖ్యనేతల మూకుమ్మడి రాజీనామా
- పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి నాయకుల లేఖ
- నేడు బీఆర్ఎస్‌లో చేరే అవకాశం

2

# పాలకుర్తిలో హస్తవ్యస్తం..



## కాంగ్రెస్‌లో సభ్యత్వమే లేని యశస్వినిరెడ్డికి టికెట్ ఇవ్వడంపై రగిలిపోతున్న క్యాడర్

హస్తం పార్టీలో అసమ్మతి తారాస్థాయికి చేరింది. ఇన్నాళ్లు కాంగ్రెస్‌ను నమ్ముకున్న వారికి అధిష్ఠానం మొండి చేయి చూపడంతో అసంతృప్తితో రగిలిపోతూ మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఆశించిన నేతలను కాదని పార్టీలో ప్రాథమిక సభ్యత్వం కూడా లేని ఎన్నారై మామిడాల ఝాన్సీరెడ్డి కోడలు మామిడాల యశస్విని రెడ్డికి టికెట్ కేటాయించడంపై నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భగ్గుమంటున్నారు. దీనికి నిరసనగా పాలకుర్తి కాంగ్రెస్ టికెట్ ఆశించిన టీ-పీసీసీ ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి పార్టీకి రాజీనామా చేసిన లేఖను సోమవారం టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి పంపించారు. ఆయనకు మద్దతుగా కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గండిపెల్లి యాకయ్య, పాలకుర్తి మండల మైనార్టీ సెల్ నాయకుడు, కో-ఆపరేటివ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ సలీం, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గనగాని రాజేందర్‌గౌడ్‌తోపాటు మరికొందరు రాజీనామా చేశారు. వీరంతా నేడు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. - జనగామ, నవంబర్ 6 (నమస్తేతెలంగాణ)



కాంగ్రెస్ అధిష్ఠానం వైఖరిని నిరసిస్తూ ఇటీవల దేవరుప్పలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- కాంగ్రెస్, బీజేపీ నేతల మాయమాటలు నమ్మకండి.. సంక్షేమానికి మారుపేరు సీఎం కేసీఆర్ పాలన
- ప్రజల ఆశీర్వాదంతో మరోసారి గెలుస్తా
- సీఎం కేసీఆర్ దీవెనలతో ఘన విజయం సాధిస్తా
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పాలకుర్తిలో రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ దాఖలు

12



మాట్లాడుతున్న ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత, చిత్రంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్

# వందకు పైగా స్థానాలు బీఆర్ఎస్ పార్టీవే..

- రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఖేల్ ఖతం
- డిపాజిట్లు దక్కించుకునేందుకే ఆ పార్టీ నాయకుల ఆరాటం
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

12లో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

12లో



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

- బీఆర్ఎస్‌తో రాష్ట్రం అభివృద్ధి
- గిరిజనులను కించపరిచిన రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి
- సంక్షేమ పథకాలపై తండాల్లో చర్చ జరగాలి
- అధికారంలోకి రాగానే మహిళల కోసం అన్నపూర్ణ, సౌభాగ్యలక్ష్మి పథకాలు
- ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## ఇంటి నుంచే ఓటు..

- దివ్యాంగులు, వయోవృద్ధులకు మంచి అవకాశం
- బీఎల్ వోల వద్ద దరఖాస్తులు
- నేటితో ముగియనున్న గడువు
- జిల్లాలో దివ్యాంగులు 12,667 మంది, వయోవృద్ధులు 6,034 మంది

2

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- పోడుపై హక్కు కల్పించిన ఘనత కేసీఆర్‌దే
- నన్ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

9




ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ